# Events started in DU for Annual Day Celebrations



పత్రికా ప్రకటన

02.04.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో వార్షికోత్సవం సందర్భంగా సోమవారం వర్శిటీలోని యు.జి. పి.జి విద్యార్థులకు, పరిశోధక విద్యార్థులకు క్రీడా పోటీలను ప్రారంభించారు. వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు, వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు గారు క్రీడా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆచార్య ఇ.సత్యనారాయణ మాట్లాడుతూ... వార్షికోత్సవం సందర్భంగా ఏప్రిల్ 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించి వార్షికోత్సవ సభలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి ఉండాలని కోరారు. క్రీడల ద్వారా మానసికోల్లాసం కలిగి విద్యపై సైతం మక్కువ కలిగేలా చేస్తుందన్నారు.



